# అప్పర్‌భద్ర పూర్తి అయితే రాయలసీమ జిల్లాలు ఎడారే..!

**-బచావత్ ట్రిబ్యూనల్‌లో నీటి కేటాయింపులులేని ప్రాజెక్టుకు కేంద్రం అనుమతివ్వడం దారుణం -బీజేపీతోవున్న సంబంధాలతో ముఖ్యమంత్రి జగన్ ప్రాజెక్టుకు పరోక్షంగా సహకరిస్తున్నారు -ఏప్రిల్ నుండి ఆయకట్టుదారులను ఆందోళనకు సమాయత్తం చేయడానికి ప్రచారాందోళన -ఉరవకొండలో విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్ తదితరులు

**ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త :** తుంగభద్ర ఎగువ ప్రాంతంలో కర్నాటక నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టు పూర్తి అయితే వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు సాగు, తాగునీటి కష్టాలు ఏర్పడి ఎడారి కావాల్సిందేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ జిల్లాలకు తుంగభద్ర, హంద్రీనీవా నుండే సాగు, తాగునీరు వస్తుందని ఈ రెండు ప్రాజెక్టులకు నీరు రాకుండా బీజేపీ కుట్ర చేస్తోందని అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి నోరు మెదపకుండా పరోక్షంగా సహకరిస్తున్నారని వాపోయారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును ఆమోదించే ముందు కేంద్రం ఢిల్లీలో ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరూ వెళ్లకుండా జగన్ ప్రభుత్వం బీజేపీకు సహకరించిందన్నారు. తుంగభద్ర ఎగువ ప్రాంతంలో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి బచావత్ ట్రిబ్యూనల్‌లో ఎలాంటి నీటి కేటాయింపులు లేకపోయినా దీన్ని కర్నాటక కేంద్రసహకారంతో అక్రమంగా నిర్మిస్తోందన్నారు. అక్రమ ప్రాజెక్టుకు కేంద్రం, జలశక్తి మండలి అమోదం తెలియజేసి జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి కేంద్ర బడ్జెట్‌లో 5,300కోట్లరూపాయలు నిధులు కేటాయించడం దారుణమన్నారు. అప్పర్ భద్ర ద్వారా బళ్లారి జిల్లా, అనంతపురం, కర్నూల్, కడప జిల్లాల ఆయకట్టుదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎగువ ప్రాంతంలోనే నీటిని తోడేస్తారు కాబట్టి తుంగభద్ర జలాశయానికి నీరు రాకుండా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. తుంగభద్ర ఉపనది ద్వారా కృష్ణానది శ్రీశైలం జలాశయానికి నీరు వెళుతుండగా దాన్ని హంద్రీనీవాకు, రాయలసీమలోని గాలేరు-నగరి, పోతిరెడ్డిపాడుకు వాడుకొంటున్నామన్నారు. అప్పర్‌భద్రకు వచ్చే నీళ్ల తీసుకుంటే ఇటు టీబీ డ్యాం, అటు శ్రీశైలంకు నీళ్ల రాకుండా పోతాయన్నారు. తుంగభద్ర ద్వారా 1.45 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 6 నుంచి 7 టీఎంసీలు తాగునీటిని వినియోగించుకోవడం జరుగుతోందని, హంద్రీనీవా నుంచి జిల్లాలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందని వీటన్నింటినీ అప్పర్ భద్రతో నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఈ విషయాలన్నింటినీ తెలియజేసి హెచ్ఎల్‌సీ పరివాహక ప్రాంత గ్రామాల్లోని ఆయకట్టుదారులైన రైతులను ఆందోళనకు సమాయత్తం చేయడానికిగాను ఏప్రిల్‌లో నెలరోజులపాటు ప్రాచారాందోళన కార్యక్రమాలను సీపీఐ, రైతు సంఘం సంయుక్తంగా నిర్వహిస్తోందన్నారు. హెచ్ఎల్‌సీ కాలువ ఆధునికీకరణ, అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణం నిలిపివేత, సమాంతర కాలువకు అనుమతులివ్వాలని తమ ఆందోళన కొనసాగుతుందని వివరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, రాష్ట్ర నాయకులు ఎస్.శివన్న, తాలుకా కార్యదర్శి నాగరాజు, సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, ఉరవకొండ, వజ్రకరూరు మండల కార్యదర్శులు తలారి మల్లికార్జున, సుల్తాన్ ఏఐటీయుసీ నాయకులు క్రిష్ట పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పండి

**-జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి -ఉరవకొండలో అట్టహాసంగా ప్రారంభమైన రాకెట్ల నారాయణరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీ**



టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

**ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త :** గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని చాటి చెప్పాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు దివంగత రాకెట్ల నారాయణరెడ్డి మెమోరియల్ కప్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో అట్టహాసంగా జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా తొలుత దివంగత నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి గత నాలుగేళ్లగా ఆయన స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోందని వివరించి బ్యాటింగ్, బౌలింగ్ చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు ఎంపీపీలు చందా చంద్రమ్మ, కరణం పుష్పావతి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉరవకొండ, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్లు వడ్ల షేక్షావలి, బి.తేజోనాథ్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, గురికాల ఓబులమ్మ, వైసీపీ పట్టణ అధ్యక్షులు సి.ఓబులేసు, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, టోర్నీ మేనేజ్‌మెంట్ సింగాడి ధనరాజ్, వడ్ల సలీమ్, ఆర్గనైజర్లు తాజుద్దీన్, లక్ష్మణ , వంశీ, సంతోష్, జోగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం లో ముఖాముఖిలో యాదవ టిడిపి నాయకులు

**అమరాపురం, మార్చి 28 ప్రభాతవార్త :** మండలంలోని యాదవ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాలసముద్రం క్రాస్ నందు జరిగిన యువగళం పాదయాత్రలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా నారాలోకేష్‌తో యాదవ కులస్తుల ఆర్థిక స్థితి గతులు, రాజకీయ పరంగా అభివృద్ధి పరంగా చేపట్టాల్సిన అంశాలపై నారాలోకేష్‌కు వివరించారు. ఇందులో యువనాయకుడు కెఎన్ఎం. శివకుమార్ యాదవ్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు యాదవ్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, గొల్లమారెన్నపల్లి రామచంద్ర తదితరులు వెళ్లి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన యాదవ ముఖాముఖి కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు తమ సమస్యలను విన్నవించారు. భవిష్యత్తులో పార్టీ యాదవులకు అండగా ఉండడంతోపాటు రాజకీయాల్లో కూడా ప్రాధాన్యత ఇవ్వడానికి కృషి చేస్తానని నారాలోకేష్ పేర్కొన్నట్లు సమాచారం.

# నేడు వారపు సంత వేలం పాట

**అమరాపురం, మార్చి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అమరాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు వారపుసంత రోజువారి మార్కెట్ బస్టాండ్ జంతుశాలలను బుధవారం 11గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాలుకా సర్పంచ్ వాగేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈన్నలు తెలిపారు. కావునా ఆసక్తి గల వారు రూ. 10వేలు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నాలన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ఏలాంటి బకాయిలు ప్రభుత్వానికి ఉండరాదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వేలం వాయిదా వేయాలి..

**- సబ్‌కలెక్టర్, కమీషనర్‌కు వినతి- వాగ్వివాదానికి దిగిన చైర్మన్**



చైర్మన్ తో వాగ్వివాదం చేస్తున్న దృశ్యం.



కమీషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**పెనుకొండ మార్చి28 ప్రభాతవార్త :** పెనుకొండ నగరపంచాయతీ పరిదిలోని వారపు సంత, దినసంత, వాహనాల సుంకాల వసూళ్లను వాయిదా వేయాలని సబ్‌కలెక్టర్ కార్తీక్, నగరపంచాయతీ కమీషనర్ వంశీకృష్ణభార్గవ్‌కు తెలుగుదేశం, సిపియం పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వేలం ప్రక్రియ ఎవరి తెలీకుండా వేస్తున్నారని ఆరోపించారు. నగర పంచాయతీ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఉందని, తక్షణం వేలం ప్రక్రియ వాయిదా వేయాలన్నారు.

**చైర్మన్ వాగ్వివాదం....** వేలం ప్రక్రియ వాయిదా వేయాలని కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి కార్యాలయానికి వచ్చిన వారితో చైర్మన్ ఉమర్‌ఫరూక్ మాట్లాడారు. నిబంధనల ప్రకారం నగదు జమచేసి వేలం పాల్గొనమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వేలం నిర్వహిస్తున్నారని, బహిరంగ వేలం వేయాలని అందుకు రెండు రోజులు వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో ఎట్టిపరిస్థితుల్లోనూ వేలం వేసి తీరుతామని, నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని సమాదానం ఇచ్చారు. దీంతో ఇరువురు వాగ్వివాదానికి దిగారు. దీంతో కమిషర్ కల్పించుకుని సమస్యను రాతపూర్వకంగా ఇవ్వాలని, గొడవలు పడితే సమస్యలు తీరవని వారికి హితబోద చేశారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. రెండు రోజులు సమయం ఇస్తే వేలం పాడటానికి ఎక్కవ మంది వస్తారని, నగరపంచాయతీకి ఆదాయం వస్తుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సునీల్, పెద్దన్న, గోపి, సిపియం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**వేలం వాయిదా..** వేలంపాటలో పాల్గొనడానికి పాటదారులు కేవలం ఇద్దరే వచ్చారని, కొందరు సమయం ఇవ్వాలని వినతిపత్రం అందిచారని కమిషనర్ తెలిపారు. ఉన్నతాధికారులతో చర్చించి వేలం ప్రక్రియ శుక్రవారంకు వాయిదా వేశామన్నారు.

# వేలం పాటలో పంచాయితీకి రూ.20 లక్షలు ఆదాయం

**సోమందేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వారపుసంతను మంగళవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో అధికారులు వేలం పాటను నిర్వహించారు. సుమారు 24 మంది సభ్యులు రూ.3 లక్షలు దరావస్తుచెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. అందులో కొత్తపల్లికి చెందిన శ్రీరాములు యాదవ్, 25.10లక్షలకు వేలంపాటపాడి దక్కించుకున్నారు. గత ఏడాది 18 లక్షలు వేలం పాటలో ఆదాయం రాగా ఈ ఏడాది మరో 6లక్షలకుపైగా అదనపు ఆదాయం సమకూరినట్లు పంచాయితీ అధికారులు పేర్కొన్నారు. వేలం పాటలో ఈఓఆర్డి నాగరాజురావు, ఇఓఆర్డి నాగరాజురావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగముని, గుమస్తా జయరాములు, సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి, ఉపసర్పంచు వేణు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైఎస్‌ఆర్ ఆసరా మెగా చెక్కు పంపిణి



ఎంపిపి చంద్రశేఖర్

**రొద్దం, మార్చి 28 ప్రభాతవార్త :** రొదం ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా లబ్ది పొందిన వెలుగు గ్రూప్ సభ్యులకు మోగా చెక్కు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరై మోగా చెక్ ఆవిష్కరణ నిర్వహిస్తారు. కావునా సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది కన్వీనర్లు, గృహ రథసారథులు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వార్డు మెంబర్లు, నాయకులు కార్యకర్తలు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రొద్దం ఎంపిపి బోయ చంద్రశేఖర్, కన్వీనర్ బోయ తిమ్మయ్య లు కోరారు.

# ఉప్పర్లంతా టీడీపీ వైపే..

**- రాష్ట్ర ఉప్పర, సగర చైర్మన్ జంపన్న శ్రీనివాసులు**



భగీరథ మహర్షికి నివాళులు అర్పిస్తున్న ఉప్పర సగర కులస్తులు

**సోమందేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 90 శాతం మంది సగర కులస్తులు టీడీపీ వైపే ఉన్నారని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఐక్యమత్యంతో కృషి చేస్తామని రాష్ట్ర ఉప్పర, సగర చైర్మన్ జంపన్న శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళ వారం సోమందేపల్లి మండలంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద వై జంక్షన్‌లో ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. అనాధి కాలం నుంచి ఉప్పర్లు టీడీపీ వైపే ఉన్నారని జరగబోయే 2024 ఎన్నికల్లో ఆపార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విశేషంగా కృషి చేస్తారని, ఆదిశలో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా ఉప్పర్లను గుర్తించిన ఏకైక పార్టీ టీడీపీ అనన్నార. అనంతరం యువగళం పాదయాత్ర పెనుకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న సందర్భంగా గోరట్ల మంలంలో జరుగుతున్న లోకేష్ పాదయాత్రకు సంఘీభావం ప్రకటిస్తూ పెద్ద ఎత్తున ఉప్పర కులస్తులతో కలిసి తరలి వెళ్లారు. ఆయన వెంట రాష్ట్ర సగర, ఉప్పర సాధికారిక మెంబర్ టీడీపీ డి.గోపాల్, పార్లమెంట్ అధ్యక్షులు వెంకటనారాయణ, సోమందేపల్లి అధ్యక్షులు రామచంద్ర, బిసి కార్పోరేషన్ సభుయలు చంద్రశేఖర్, కులస్తులు నరసింహప్ప, కొండప్ప, రామచంద్ర, వెంకటరాముడు, గౌడీరప్ప, ఆంజినేయులతోపాటు పెద్ద ఎత్తున ఉప్పర్లు పాల్గొన్నారు.

# బిజెపి అసెంబ్లీ కన్వీనర్, కోకన్వీర్లు ఎంపిక



బిజెపి అసెంబ్లీ కన్వీనర్, కోకన్వీనర్లు

**పెనుకొండ మార్చి28 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ పెనుకొండ అసెంబ్లీ కన్వీనర్, కోకన్వీనర్లును ఈపార్టీ పెద్దలు ఎంపిక చేశారు. కన్వీనర్‌గా గోరంట్లకు చెందిన బొట్టు శ్రీనివాసులు, కో కన్వీనర్‌గా పెనుకొండకు చెందిన మేకల రవి ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎనుముల రామకృష్ణ, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ అంగడి రామాంజినేయులు వీరిని అభినందించారు. పార్టీ బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించండి

**- జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి**



తరగతి గదులను పరిశీలిస్తున్న డీఈఓ మీనాక్షి

**కనగానపల్లి, మార్చి 28 ప్రభాత వార్త :** 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే మోడల్ స్కూల్‌జడ్పి హైస్కూల్ గదులను, బెంచిలను, కిటికీలను పరిశీలించారు. సందర్భంగా డీఈఓ మీనాక్షి మాట్లాడుతూ.. పరీక్ష సమయంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని ఎంఈఓ అరుణమ్మకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీదేవి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామన్న, ఎంఈఓ ఆఫీస్ అకౌంటెంట్ బుల్లె రాజేష్‌బాబు, ఉపాధ్యాయులు గిరక నాగన్న, అబ్బాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ ఫైళ్ల తనిఖీ


**- ఏపి వెంకటాచలపతి**



ఫైళ్లను తనిఖీ చేస్తున్న ఏపిడి వెంకటా చలపతి

**కనగానపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ధర్మవరం ఏపిడి వెంకటాచలపతి హార్టికల్చర్ ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపిడి వెంకటాచలపతి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రైతుకు బిల్లులు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధి సిబ్బందిపై ఉందని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సుధాకర్, ఈసి సాయికృష్ణ టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు వీర నారాయణస్వామి, రొద్దం నరేష్, మహేష్‌రెడ్డి, ఎర్రిస్వామి, ఓన్నూరప్ప, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి సీయం జగన్ కృషి



సీయం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

**అమరావురం, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బోయ వాల్మీకి కులస్తులను ఎస్టీలుగా గుర్తించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎంపిపి ఈరన్న, ఎంపిటిసి ధనుంజయ్య, రాజశేఖర్, అమ్రేష్‌బాబు, శివరం మంజునాథ్, గాదీరప్ప, రాంమూర్తి, గంగన్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద ముఖ్యమంత్రి మహర్షి వాల్మీకి చిత్రపటానికి బోయ వాల్మీకి కులస్తులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తి, కోఆప్సన్ మెంబర్ రసూల్‌బాషా, హేమావతి గోవిందరాజు తదితరులు పాల్గొని ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేవారు. ఈ సందర్భంగా ఎంపిపి ఈరన్న అమ్రేష్‌బాబులు మాట్లాడుతూ వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషమన్నారు. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వానికి తీర్మానాన్ని పంపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్లమెంటులో కూడా ఆంధ్రప్రదేశ్‌లోని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి కృషి చేసే విధంగా పార్లమెంటు సభ్యులను కలిసి పార్టీలకు అతీతంగా వినతి అందజేయడానికి కృషి చేద్దామని వారు తెలిపారు.


# మడకశిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్‌గా ఎన్. హనుమంతప్ప



ఎన్. హనుమంతప్ప

**అమరాపురం, మార్చి 28 ప్రభాతవార్త :** మడకశిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్‌గా ఎన్. హనుమంతప్పను రెండవ మారు ఎంపికైనట్లు స్థానిక బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్. హనుమంతప్ప మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి మడకశిర నియోజకవర్గంలో కృషి చేస్తానన్నారు. రెండవ మారు అసెంబ్లీ కన్వీనర్ ఎంపికకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజుకు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమైళి, జిల్లా అధ్యక్షులు వజ్రా భాస్కర్‌రెడ్డి, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ముద్దరాజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి. పార్థసారథి, అసెంబ్లీ ఇంచార్జ్ శేఖర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ఆర్ హనుమంతరాయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, ఓబిసి జిల్లా అధ్యక్షులు క్రరేగౌడ్, జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, లీగర్ సెల్ అధ్యక్షులు ఉమేష్, సీనియర్ బిజెపి నాయకులు వీరచిక్కప్ప, పురుషోత్తంలతోపాటు మండలంలోని ఐదు మండలాల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని సిఐ ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 28 ప్రభాత వార్త :** పట్టణంలో మంగళవారం గూడ్స్ మరియు వెహికల్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ అధ్యక్షులు వరిగడ్డి షెక్షా, మాబుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. స్థానిక రాజీవ్‌సర్కిల్‌లో గత పది సంవత్సరాలుగా వీరిరువురు వేసవికాలంలో చలివేంద్రాన్ని నిర్వహిస్తుండడం అభినందనీయమని సిఐ పేర్కొన్నారు. తొలిరోజు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. తదుపరి మినరల్‌వాటర్ పంపణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 28 ప్రభాతవార్త :** శ్రీ రామనవమి పండుగ పురస్కరించుకుని రామస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కోటలోని కేశవపిళ్లై ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుబహాన్ పర్యవేక్షణలో విద్యార్థులకు రామాయణం, శ్రీరాముని గుణగణాలు అనే అంశాలపై వ్యాసరచనపోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే మంచి గుణగణాలను అలవర్చుకుని తల్లిదండ్రుల పట్ల నిబద్దతతో వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సత్యప్రసాద్, కార్యదర్శి కుల్లాయిచౌదరి, గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కర్‌చౌదరి, ఉపాధ్యాయులు దేశాయ్ నాగరాజు, రఘురాం, ఆదిమలన్, తదితరులు పాల్గొన్నారు.

# నారాలోకేష్‌ను కలిసిన టిడిపి ఈసీ హరీష్



నారాలోకేష్‌ను కలిసిన ఈసీ హరీష్

**రొద్దం, మార్చి 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఈ సందర్బంగా శ్రీ సత్యసాయి జిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి ఈసీ హరీష్ నారాలోకేష్‌బాబును కలిసి ఆలింగనం చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమని నారాలోకేష్‌తో కొంత సేపు ముచ్చటించారు.

# నేషనల్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన బిల్లే సౌజన్య



స్కాలర్‌షిప్‌కు ఎంపికైన బిల్లే సౌజన్య

**కనగానపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని బిల్లే సౌజన్య నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైందని విద్యార్థినికి నాలుగు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం 15000 వేలు చొప్పున ఉపకార వేతనాలు అందిస్తుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఆంజినేయులు, కంప్యూటర్ ఆపరేటర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండ నియోజవర్గంలోఅభివృద్ధి చేసింది వైసిపి ప్రభుత్వం

**-నీరు చెట్టు రూపంలో దోచుకున్నది తేదేపా నాయకులు కాదా -మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపిపై విమర్శలు గుప్పించిన వైసిపి నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త :** పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఉపేక్షించేదిలేదని వైసిపి నాయకులు హెచ్చరించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళంపేరుతో చేస్తున్నపాదయాత్ర నవ్వులయాత్ర అని, కేవలం పత్రికల్లో ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకోవడానికి ఇతర ప్రాంతాల నుండి కిరాయిలకు మనుషులను పిలిపించుకుని పార్టీ జెండాలు పట్టించి టిడిపి నాయకులుగా చిత్రీకరిస్తూ పాదయాత్ర కొనసాగించడం హాస్యాస్పదంగా వుందని గోరంట్ల వైసిపి నాయకులు మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. మాజీ ఎంపి నిమ్మల, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి ఇరువురు వర్గ విభేదాలతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన చేసి మీకు పొసగక నాలుగేళ్ల కాలయాపన చేసింది నిజం కాదా అన్నారు. నిమ్మల, బికె ఇరువురు వర్గపోరుతో పెనుకొండ నియోజవర్గానికి అభివృద్ధి చేసింది సూన్యమన్నారు. మంత్రిగా, ఎంపిగా, సర్పంచులుగా గోరంట్ల మండలానికి నిమ్మల కుటుంబంచేసింది ఏమిలేదని సవాల్ విసిరారు. ప్రధానంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అనకొండ అని లే అవుట్‌లో 10 లక్షలు వసూలు చేస్తూ అక్రమాలు చేస్తున్నారని ఆరోపణలు చేయడం ఎన్ని లేఅవుట్లు చేశారు ఎన్ని 10 లక్షలు వసూలు చేశారో నిరూపించాలని రెండు కోట్లతో వేస్తున్న గోరంట్ల బైపాస్ రోడ్డు పనులు కూడా నిమ్మల కిష్టప్ప తన స్థలం వుందని అడ్డుకుని నేడు అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడడం సిగ్గుగా వుందన్నారు. అభివృద్ధి జరగలేదని ఇష్టారాజ్యంగా మాట్లాడడం సరికాదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో లక్ష్మీనరసప్ప, ధనారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, నూర్‌మహమ్మద్, రఘురాంరెడ్డి, డాక్టర్ బాష, నాగభూషణంరెడ్డి, శివారెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, వీరనారాయణరెడ్డి, సమరసింహారెడ్డి, గంగాధర్, అతావుల్లా, మల్లికార్జునరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# బిజెపి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్‌గా బొట్టు శీన ఎంపిక



బొట్టు శీన

**గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త :** గోరంట్ల పట్టణానికి చెందిన భారతీయ జనతాపార్టీ నాయకులు మేదర శ్రీనివాసులు బిజెపి పెనుకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి అసెంబ్లీ కన్వీనర్‌గా ఎంపిక చేసినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జ్ చంద్రమౌళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ జీఎం శేఖర్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్‌రెడ్డి, పెనుకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.

# సవితమ్మ సవాల్‌ను స్వీకరించి బహిరంగచర్చకు తరలివెళ్లిన వైసిపి నాయకులు



పెనుకొండకు తరలివెళుతున్న వైసిపి నాయకులు

**గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త :** నారా లోకేష్ పాదయాత్రలో బహిరంగా మంగళవారం గోరంట్ల మండలంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర కురుబ కార్పోరేషన్ చెర్మన్ సవితమ్మ మా లోకేష్‌ను విమర్శించే స్థాయి మీ జగన్‌కు కానీ, శంకర్‌నారాయణకు కానీ లేదని పెనుకొండ నియోజవర్గంలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సూన్యమని మాట్లాడిన తీరుకు నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం గోరంట్ల నుండి భారీ సంఖ్యలో వైసిపి నాయకులు పెనుకొండ శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దకు తరలివెళుతున్నామని మీకు ధైర్యం వుంటే రావాలని సవితమ్మకు సవాల్ విసురుతూ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, వానవోలు సర్పంచు శ్రీరాములు, ఉపసర్పంచు బుల్లెట్ బాబు, మేదర శంకర, మిక్చర్ కృష్ణారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

# విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు

**ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త :** గత నెల 28వ తేదీన జరిగిన సైన్సు దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్సు ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కాకినాడకు చెందిన క్రియ సంస్థ మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రదానం చేసిందని మండల పరిధిలోని ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రియ సంస్థ పంపిన మెడల్స్, ప్రశంసా పత్రాలను సైన్సు ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికిగాను క్రియ సంస్థ ముందుకు రావడం సంతోషకరమంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు బండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు యం.రామమోహన్, ఎల్.పద్మజ, ఎస్.రేణుకాదేవి, ఎస్.ఫయాజున్నేసా బేగం తదితరులు పాల్గొన్నారు.

